
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 3 మార్చి 2024
5
తూర్పుగోదావరి



పలువురి కుటుంబాలకు మంత్రి వనిత పరామర్శ

ప్రజాశక్తి- నల్లజర్ల

పలువురి కుటుంబాలను హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత శనివారం పరామర్శించారు. అనంతపల్లిలో కంఠమణి నారాయణ ప్రసాద్ కుటుంబ సభ్యులను మంత్రి వనిత పరామర్శించారు. నారాయణ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రసాద్ మతి పార్టీకి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తొలుత దూబచర్ల గ్రామంలో గాంధీ కాలనీలో బోడిగడ్ల సుజాత, తాడిగడప అమావాస్య, తాడిగడప మాణిక్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఠాపురంపైనే అందరి చూపు

- బరిలో కీలక నేతలు
- పోటీకి జనసేనాని సన్నాహాలు
- ముద్రగడను దింపేందుకు వైసిపి యత్నం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పిఠాపురం నియోజకవర్గంలో మారుతున్న పరిణామాలు రాజకీయాలను మరింత వేడెక్కిస్తున్నాయి. ప్రస్తుతం ఈ అసెంబ్లీ స్థానంపై అందరి కన్ను పడింది. కీలక నేతలు ఇక్కడి నుంచే బరిలోకి దిగాలనే ఆలోచనలు చేస్తున్నారు. ఇప్పటికే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దానికి తగ్గట్టుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన ఇక్కడ నుంచి బరిలో నిలుచుంటారని ఆ పార్టీ శ్రేణులు ప్రచారం చేస్తున్నాయి. దానికి అనుగుణంగా పార్టీ కార్యాలయంతోపాటు ఇతర ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ బరిలో ఉంటే ఆయనకు తగిన అభ్యర్థిని రంగంలోకి దించాలని వైసిపి కూడా భావిస్తుంది. దానికి అనుగుణంగానే కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం గానీ, ఆయన కుటుంబ సభ్యులు గానీ బరిలో దిగే అవకాశం ఉంటుందని ప్రచారం మొదలైంది. ఇప్పటికే వైసిపి ఆ విధమైన లీకులు కూడా ఇస్తుంది. త్వరలోనే ముద్రగడ వైసిపి తీర్థం పుచ్చుకుని పోటీలో ఉంటారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

ఈ నియోజకవర్గంలో సుమారు 2.30 లక్షల ఓటర్లున్నారు. ఇందులో దాదాపుగా 90 వేలకు పైనే కాపు ఓటర్లున్నారు. కాపులు అత్యధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఎక్కువ సార్లు అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులు గెలుపొందారు. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం గతంలో విజయం సాధించడంతోనే కీలక నేతలు ఇక్కడ పోటీకి సై అంటున్నారు. ఈ నేపథ్యంలోనే మరోసారి జనసేనకు సునాయాసంగా విజయం వరించే అవకాశం ఉందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. అందు చేతనే తొలుత భీమవరం అనుకున్న పవన్ వివిధ సర్వేల తర్వాత పిఠాపురం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. దీంతో గత రెండు రోజులుగా రాజకీయ సమీకరణాలు మారడంతో అనూహ్యంగా ముద్రగడ తెరమీదకు వచ్చారు. తొలుత పవన్ వచ్చి కలిసిన తర్వాత ముద్రగడ జనసేనలో చేరి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అందుకే ఇప్పటి వరకు ముద్రగడ, ఆయన అనుచరులు ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరించారనేది పరిశీలకుల భావ. రెండు రోజుల క్రితం ముద్రగడ విడుదల చేసిన లేఖతో





జనసేనలో చేరే అవకాశం లేదని తేలిపోయింది. పవన్ పోటీపై ఊహాగానాల నేపథ్యంలో ఆయనపై ముద్రగడను పోటీలో నిలిపేందుకు అధికార పార్టీ ప్రయత్నాలు కొనసాగిస్తుంది. ఆయన వైసిపిలోకి వస్తే కాపులపై ప్రభావం చూపిస్తుందని, తద్వారా పవన్‌ను ఓడించొచ్చునే అంచనాతో అధికార పార్టీకి చెందిన నేతలు ఆయనతో చర్చలు జరుపుతున్నారు.కొంతకాలం క్రితం కాకినాడ ఎంపీ వంగా గీతను ఇక్కడ ఇన్‌ఛార్జ్‌గా నియమించగా స్థానిక ఎంఎల్‌ఎ పెండెం దొరబాబును కలుపుకుని ఆమె పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. మారుతున్న సమీకరణాల్లో భాగంగా ఆమెను ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించి వేరే చోట అవకాశం ఇవ్వాలనే ఆలోచన అధిష్టానం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎవరు పోటీ చేసినా పిఠాపురం నియోజకవర్గ ఓటర్ల విలక్షణ తీర్పుకు సిద్ధం కాక తప్పదు.

పాలనా అంశాలపై సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి పాలనాల అంశాలపై కలెక్టర్లతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. భూముల రిజిస్ట్రేషన్, రీ సర్వే, ఈనాం, అసైన్ ల్యాండ్, ఎస్‌టిపిఐ, హౌసింగ్, వైద్య ఆరోగ్య, ఆరోగ్యశ్రీ పంచాయతి రాజ్, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, పరిశ్రమలు, వైద్య ఆరోగ్య, పల్స్ పోలియో, పప్పు ధాన్యాల సేకరణపై సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె.మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత జిల్లా ప్రగతిపై సమగ్ర నివేదికను వివరించారు. మార్చి 3న జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. 1,90,479 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 1,060 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 47 సంచార బృందాలు, 60 సంచార వాహనాలు, 4454 మంది సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలియ చేశారు.

ఉపాధి హామీ పథకం కింద 48 లక్షల పని దినాలకు గాను 46.71 లక్షలు (97.32 శాతం) సాధించినట్లు తెలిపారు. ప్రాధాన్యత భవనాల కింద 347 ఆర్‌బికెలకుగాను 298 పూర్తి చేశామని, వాటిలో 235 ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ సచివాలయ భవనాలు 377కి గాను 344 పూర్తి చేసి 296 ప్రారంభించామని, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్స్ 258కి గాను 214 పూర్తి చేసి, 180 ప్రారంభించినట్లు తెలియ చేశారు. మిగిలిన భవనాలు కూడా ప్రజా ప్రతినిధులు ద్వారా ప్రారంభించనున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా 168 గ్రామీణ 54 పట్టణ పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించి 92,438 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. సగటున 416 మందికి వైద్య సేవలు అందించారని, సగటున ప్రతి శిబిరంలో 1,087 వైద్య పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.నరసింహులు, సిపిఒ ఎల్.అప్పలకొండ, డ్వామా పీడీ ఎ.ముఖలింగం, వైద్యాధికారులు డాక్టర్ కె.వెంకటేశ్వర రావు, డాక్టర్ సూర్యప్రభ, డాక్టర్ ఎస్.సనత్ కుమారి, డాక్టర్ పి.ప్రియాంక, ఆర్‌డబ్ల్యుఎస్ డి.బాల శంకరరావు, డిపిఒ డి.రాంబాబు, ఎస్ఇ ఆలీముల్లా, జిల్లా సర్వే అధికారి ఎం.జోస్యుల, జిల్లా పరిశ్రమల అధికారి బి.వెంకటేశ్వర రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భాను ప్రకాష్, పి.సువర్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలో మంత్రి వేణుగోపాలకృష్ణ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ రాజమండ్రి రూరల్ ప్రజల అభివద్ధి లక్ష్యంగా తనను కో ఆర్డినేటర్‌గా నియమించారన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్నా నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రాజమండ్రి రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. ధవళేశ్వరం మెయిన్ రోడ్ ప్రాంతం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురికి కూపంతో దుర్గంధ భరితంగా ఉండేదని పేర్కొన్నారు. ఆ డ్రైనేజీలను క్లీన్ చేయించి మెరుగైన శానిటేషన్ చేయించినట్టు పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా రు.5.10 కోట్లతో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. రూ.40 లక్షలతో తాగునీటి సంపు మంజూరు చేయించామని, ఓవర్ హెడ్ ట్యాంకుకు అదనంగా మరో ట్యాంకును నిర్మించే దిశగా అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. గత పాలకులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ వర్గాల ప్రజల అభివద్ధిని నిర్లక్ష్యం చేస్తే... వైయస్ జగన్మోహన్ రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వారి సంక్షేమం, అభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రూ.30 లక్షలతో జనార్ధన స్వామి కాలనీలో సిసి డ్రైన్, కేతా వారి వీధి, సుబ్బాయమ్మ పేట, సున్నం బట్టీ వీధి, కొత్తపేట ప్రాంతాల్లో ఒక్కొక్కటీ రూ.20 లక్షలతో


శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేణు

నిర్మించనున్న డ్రైన్లకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఇ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు నక్కా రాజబాబు, తలారి వరప్రసాద్, సాధనాల శివ, షట్టర్ బాషా, ఎన్‌వి.శేఖర్, పెన్నాడ జయ ప్రసాద్, పుట్టా పరిష్‌నాథ్, వి.భాను ప్రసాద్, ఒంటెద్దు కృష్ణ, ఎం.జాన్, గోలి దేవకుమార్, రేగుల రాజు, కొత్తపల్లి శివ, పట్టపగలు వెంకటలక్ష్మి, దేవులపల్లి సరితా రాణి పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వర రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఈ కార్యక్రమం నిమిత్తం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 0 -5 సంవత్సరముల పిల్లలు 19,0479 మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం నిమిత్తం పల్స్ పోలియో కేంద్రాలులు 1060, ట్రాన్సిట్ టీమ్‌లు 60, మొబైల్ టీమ్‌లు 47 ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో ఉన్నవారికి పోలియో కేంద్రాల ద్వారా, ప్రయాణాలలో ఉన్న వారికి బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, ఎయిర్ పోర్టులలో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సంచార జాతులు, వలస వచ్చిన వారికోసం ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు వంటి హైరిస్క్ ప్రాంతాలను 465 గుర్తించామన్నారు. వీటిలో 2,694 మంది పిల్లలు ఉన్నారని వీరికి మొబైల్ టీమ్ ద్వారా పోలియో చుక్కలు వేస్తామన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకూ వ్యాక్సిన్ సరఫరా చేసినట్టు తెలిపారు. మార్చి 3న పోలియో కేంద్రాల వద్ద 4, 5 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగిలిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారన్నారు. అన్ని మండల స్థాయిల్లో పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రచారం చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు సహకరించి 100 శాతం పోలియో చుక్కలు వేసి కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని అయన ఆ ప్రకటనలో కోరారు.

ప్రజలను చైతన్యం చేస్తున్న స్టిక్ మనోహర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

మేజిక్ రంగంలో నిష్ణాతులైన డాక్టర్ ఎస్.మనోహర్‌రావు (స్టిక్ మనోహర్) మేజిక్ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ప్రశంసించారు. శనివారం స్థానిక ఎవివె రోడ్డులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మనీ మేజిక్ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. పుస్తక మొదటి ప్రతిని విశ్రాంత అడిషనల్ ఎస్‌పి ఆర్.సత్యానందంకు మంత్రి అందించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ మనోహర్ పోలీస్ శాఖలో ఎస్ఐగా ప్రవేశించి అడిషనల్ ఎస్‌పిగా బాధ్యతలను నిర్వర్తించారని, తనకి ఎప్పటినుంచో మనోహర్‌తో పరిచయం ఉందని చెప్పారు. తాను రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగినట్లే మనోహర్ మ్యాజిక్ రంగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడంతో పాటు పిహెచ్‌డి చేయడం ముదావహమన్నారు. గతంలో అగ్గిపుల్లలతో మేజిక్ పుస్తకం ద్వారా మేజిక్‌ను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకొచ్చిన మనోహర్ తాజాగా మనీ మ్యాజిక్ పుస్తకాన్ని తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. డాక్టర్ ఎస్.మనోహర రావు మాట్లాడుతూ అగ్గిపుల్లలతో మేజిక్ పుస్తకం స్ఫూర్తితో మేజిక్‌లో ప్రత్యేకతతో కూడిన అంశాలను రాయాలనే ఉద్దేశంతో కరెన్సీ నోట్లు , నాణేలతో కూడిన 52 మేజిక్ అంశాలను ఈ పుస్తకంలో పొందు పరిచినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మనోహర్ సతీమణి సోమేశ్వరీదేవి, కుమార్తె పుష్పమి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి వేణు

మనోధైర్యాన్ని కోల్పోకూడదు

ప్రజాశక్తి-కడియం

విద్యార్థులు ఏ పరిస్థితుల్లోను మనోధర్యం కోల్పోకూడదని ఏదైనా సమస్య వచ్చినప్పుడు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేసి పరిష్కారం వెతుక్కోవాలే తప్ప క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్రమశిక్షణ కలిగి చెడు వ్యసనాలకు దూరంగా విద్యార్థులు ఉండాన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు జి.సత్యనారాయణ మాట్లాడుతూ సాయంత్రం వేళల్లో ఆకతాయిల బెడద ఎక్కువగా ఉంటుందని సి.ఐ తులసీధర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సువర్ణవేణి పాల్గొన్నారు.

ఎంఇఒ మణికుమార్‌కు అభినందన

ప్రజాశక్తి-కడియం

కడియం ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించిన ఎంఎస్.మణికుమార్‌ను శనివారం యుటిఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలం జిల్లాలోని కోరుకొండ హైస్కూల్లో హెచ్ఎంగా పని చేసి ఉద్యోగోన్నతిపై ఆయన కడియం ఎంఇఒగా వచ్చారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఇవిఎస్.ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బి.అబ్బాయి, అధ్యక్షులు శాస్త్రి, రాష్ట్ర కౌన్సిలర్ అనిత, భద్రరావు, హనుమంతరావు, దొరబాబు, బ్యూలా, శివరామకష్ణ పాల్గొన్నారు.


శిక్షణార్థులతో మాట్లాడుతున్న అధికారులు

గ్రామీణాభివృద్ధి సంస్థ సందర్శన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవలేశ్వరంలోని స్థానిక ఐఎల్‌టిడి సెంటర్ వద్ద ఉన్న యూనియన్ బ్యాంక్ గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న వృత్తి విద్యా కోర్సులను శనివారం ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ మహానంద, ఎల్‌డిఒ నాగప్రవీణ్ పరిశీలించారు. యూనియన్ బ్యాంక్ అందిస్తున్న కోర్సులను ఆర్ అండ్ ఎసి, సి.సి కెమెరా రిపేర్ అండ్ ఇన్‌స్టలేషన్‌లో వాటి వివరాలను అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సంస్థ డైరెక్టర్ తాడి. శ్రీనివాసరావు, స్టాఫ్ పాల్గొన్నారు.

ఒంటెద్దు దేవికి మంత్రి వేణు పరామర్శ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

వైసిపి నాయకుడు ఒంటెద్దు కృష్ణ సతీమణి దేవికి ఇటీవల ఆపరేషన్ చేయడంతో మంత్రి వేణు శనివారం ఆమెను పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు నక్కా రాజబాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

భవన కార్మికుల బోర్డును నిర్వహించాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సమర్థవంతంగా నిర్వహించాలని, 1214 మెమోను రద్దు చేసి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.సుందరబాబు డిమాండ్ చేశారు. శనివారం బస్టాండ్ వద్ద కార్మికులు కొనసాగిస్తున్న దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో, సంక్షేమ బోర్డును సమర్థవంతంగా నిర్వహించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారని చెప్పారు. వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు ద్వారా రాష్ట్రంలో పదేళ్ల పాటు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగాయన్నారు. ఆయన కుమారుడు వైఎస్.జగన్ ప్రభుత్వ పాలనలో సంక్షేమానికి తూట్లు పొడిచారన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు అందకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. మరో వైపు కరోనా కాలం నుంచి నేటి వరకు భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించడంలో కార్మికులను ఆపద సమయంలో ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి డి.సువర్ణరాజు శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. వైఎస్.జగన్ పరిపాలన విధానం రాజ్యాంగ విరుద్ధమైనదని, నూతన ఇసుక పాలసీ విధానమంటూ ఉచిత ఇసుకని వ్యాపారం చేశారని చెప్పారు. ఆనాటి కంటే ఈనాడు 100 శాతం అధికంగా ఇసుక అమ్ముతున్నారని చెప్పారు. దీక్షలో మండల అధ్యక్షుడు అయినపర్తి శ్రీను, గేలం సత్యనారాయణ, సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.ఏసుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.రత్నాజీ భవన నిర్మాణ కార్మికులు సాధనాల పండు, సాధనాల వెంకటరమణ, కె.సత్యనారాయణ, ఎం.శీను బాబు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘాల నేతలు

శేషారావునే టిడిపి అభ్యర్థిగా ప్రకటించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం


దశాబ్దన్నర కాలంగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, అభివృద్ధికి చిరునామాగా నిలిచిన బూరుగుపల్లి శేషారావునే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించాలని నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు శనివారం వేలివెన్నులో శేషారావు ఇంటి వద్ద ఆందోళన నిర్వహించారు. రెండు రోజులుగా రాజకీయ అజ్ఞాతంలో ఉన్న బూరుగుపల్లి బయటకు రావాలని కోరుతూ చలో వేలివెన్ను కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శశి కాలేజీ గ్రౌండ్ నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శేషారావు ఇంటి వద్దకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు చేరుకున్నారు. జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్, జై బూరుగుపల్లి శేషారావు, శేషారావు నాయకత్వం వర్ధిల్లాలి, ఉమ్మడి అభ్యర్థిగా శేషారావును ప్రకటించాలంటూ నినాదాలు చేశారు. శేషారావు స్పందిస్తూ కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటానని, అభ్యర్థిత్వంపై తనకింతవరకు అధిష్టానం నుండి ఎటువంటి సమాచారం లేదని, సోషల్ మీడియాలో వచ్చే అపోహలను నమ్మ వద్దన్నారు. తెలుగుదేశం పార్టీ ఉండ్రాజవరం మండల అధ్యక్షుడు సింహాద్రి రామకష్ణ మాట్లాడుతూ బూరుగుపల్లి శేషారావును నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

కార్టూ'నిజం'



మార్చి 3న అంతర్జాతీయ వినికిడి దినోత్సవం

'సారు' నిత్యం ఈదినాన్ని పాటిస్తారయ్యా... వినపడినా... వినబడనట్టు నటిస్తూ!



స్వాగతం పలుకుతున్న నర్సరీ ప్రతినిధులు

నర్సరీని సందర్శించిన ఆర్‌బిఐ డైరెక్టర్

ప్రజాశక్తి-కడియం

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ బషీర్, సభ్యులు అనుజ్ రాజన్, అనతి, మేఘన సింగ్, ప్రసాద్ శనివారం కడియపులంక శ్రీ సత్యదేవా నర్సరీని సందర్శించారు. నర్సరీ అధినేతలు పుల్లా ఆంజనేయులు, వీరబాబు, రాజశేఖర్ వారికి ఘన స్వాగతం పలికారు. వారందరు నర్సరీలో వివిధ రకాల మొక్కల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ రంగానికి బ్యాంకు మద్దతు ఎప్పుడూ ఉంటుందని, త్వరలో ఎపిలో ఆర్‌బిఐ కార్యాలయాలు వైజాగ్ రాన్నునందున వాటి పచ్చదనం, సుందరీకరణలో భాగంగా కావాల్సిన మొక్కల అవసరార్థం నర్సరీకి వచ్చినట్టు తెలిపారు.

అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - సీతానగరం

శనివారం సీతానగరం డిగ్రీ కాలేజ్‌లో రూ.కోటి 40 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ 1986లో ప్రారంభమైన సీతానగరం డిగ్రీ కళాశాల ఎంతోమంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. విద్య వ్యవస్థలో అనేక సంస్కరణాలు తీసుకురావడమే గాక, కేజీ నుండి పీజీ వరకు విద్యా వ్యవస్థలో విద్యా ప్రమాణాలను పెంచి ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా విద్యార్థులు నిలదొక్కునే విధంగా ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోనే విద్యార్థుల పాలిట సువర్ణ యుగంగా రూ.15 వేల కోట్లతో సుమారు రూ.40 వేల పాఠశాలల రూపు రేఖలను మార్చారన్నారు. ప్రతి మండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే రూ.104 కోట్లతో సీతానగరం మండల ప్రజల చిరకాల కోరిక అయిన నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చివరి దశకు చేరుకుందని త్వరలోనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, ఈ కళాశాలలో సైన్స్ కోర్సులు బోధించే అధ్యాపకుల కొరత ఉన్న నేపథ్యంలో అనేకమార్లు విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించినట్టు చెప్పారు. ప్రిన్సిపల్ డి.చిట్టిబాబు, జెడ్‌పిటిసి చలమల్ల వెంకటలక్ష్మి, ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, వైస్ ఎంపిపిలు సత్యం మదన్ బాబు, ముదునూరి సురేష్ బాబు, కరుటూరి హరి బాబు, సేవాదళ్ అధ్యక్షులు డాక్టర్ బాబు, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ జక్కంపూడి రాజా


పింఛన్లను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

వికలాంగులకు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని రంపయర్రంపాలెంలో 80 శాతం పైబడి వైకల్యం ఉన్న వారికి సిఎం వైఎస్.జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డి ఎం అండ్ హెచ్ఒ పింఛన్లు శనివారం పంపిణీ చేశారు. రంపయర్రంపాలెంకు చెందిన సరాగుల అప్పలకొండ, తుమ్మల చంటిబాబుకు రూ.5 వేల చొప్పున నూతన పింఛన్లను వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, గ్రామ ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు, మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ, దొడ్డ విజయ్, తొట్ట వీర్రాజు, పాలిక రమణ, సత్యానందం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపల్లి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కడియం

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ నర్సరీ రైతు కొత్తపల్లి రామకృష్ణ కుటుంబాన్ని శనివారం రాజానగరం ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా పరామర్శించారు. రామకృష్ణ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కొత్తపల్లి కుటుంబంతో తనకెంతో అనుబంధం ఉందని తెలిపారు. రామకృష్ణ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. కొత్తపల్లి స్వామి, కొత్తపల్లి శివాజీ, మూర్తి తదితరులకు ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో రత్నం స్వామి, ముత్యం జగదీష్, ఈలి సత్తిబాబు, మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు తదితరులు ఉన్నారు.

మూతబడ్డ చాగల్లు గ్రామ చావిడి

ప్రజాశక్తి-చాగల్లు

దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుంచీ మనసబు, కరణాల వ్యవస్థ ఉన్నప్పుడు గ్రామ చావిడి పాత్ర అమోఘం. టిడిపి ప్రభుత్వంలో విఆర్‌ఒలు ఉండగా వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సచివాలయ వ్యవస్థ పరిధిలోకి రావడంతో ఐదేళ్ల నుంచి గ్రామ చావిడి మూత పడిపోయింది గ్రామ చావిడి మెయిన్ బజార్‌లో ఉండడం వల్ల గ్రామ చావడి శిథిలావస్థలకు చేరక ముందే వ్యాపారం చేసుకునే వారికి అద్దెకి ఇస్తే రెవెన్యూ శాఖకు అద్దె వస్తుందని స్థానికులు తెలిపారు.

నేరాలు ఘోరాలు

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని జగన్నాథపురంలో ఒక వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఆమె బంధువులు తెలిపారు. తానెం విష్ణు భార్య, లక్ష్మి.(29) శుక్రవారం రాత్రి ఉరిపోసుకుని మృతి చెందినట్లు భర్త విష్ణు తెలుపుతున్నాడని చెప్పారు. ఆమెపై అనుమానంతో భర్త విష్ణు కొట్టినందు వల్లే ఆమె చనిపోయిందని, ఉరి తాడును తానే కోసినట్లు తెలుపుతున్నాడని పోలీసులు తెలిపారు. పోలీసులు అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

గోదావరి కాటన్ బ్యారేజ్‌పై శనివారం సైకిళ్లపై వెళుతున్న విద్యార్థులను కారు ఢీకొని ఐదుగురికి గాయాలయ్యాయి. కొవ్వూరు రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శనివారం మండలంలోని మద్దూరు లంక గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు ఎవరి సైకిల్‌పై వారు క్యాటన్ బ్యారేజ్ మీదుగా పాఠశాలకు వెళుతుండగా రాజమండ్రి వైపు నుంచి వస్తున్న కారు వారి సైకిళ్లను ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరొక విద్యార్థికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

గంజాయి కేసులో యువకులకు రిమాండ్

ప్రజాశక్తి-గోపాలపురం

గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసి వారిని కొవ్వూరు కోర్టుకు రిమాండ్ కోసం తరలించినట్లు కొవ్వూరు డిఎస్‌పి కెసిహెచ్.రామారావు తెలిపారు. శనివారం గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 1వ తేదీ మూడు గంటల సమయంలో గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జగన్నాథపురంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన సికె.గౌతం రాజు, కెఎస్.వినయ్ కుమార్ విశాఖ జిల్లా ఏజెన్సీ నుంచి 4.290 కేజీల గంజాయి తరలిస్తుండగా అదుపులోనికి తీసుకున్నారు. వారిని కొవ్వూరు కోర్టుకు రిమాండ్ కోసం తరలించినట్టు డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో సిఐ పి.బాల సురేష్ బాబు, ఎస్‌ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు.

రూ.7.5 లక్షలు అపహరణ నిందితుల అరెస్ట్, సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-గోపాలపురం

కాకినాడలో అపరాలు అమ్ముకుని తెలంగాణ వెళుతున్న వ్యక్తి బ్యాగ్‌లో రూ.7.50 లక్షల నగదు అపహరించిన వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి డబ్బు స్వాధీనం చేసుకున్నట్లు కొవ్వూరు డిఎస్‌పి కెసిహెచ్.రామారావు తెలిపారు. శనివారం గోపాలపురం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తెలంగాణకు చెందిన వైట్ల సాయి బాబా అపరాల వ్యాపారి వద్ద గుమస్తా. అపరాలను కాకినాడకు తీసుకు వచ్చి అమ్మగా వచ్చిన డబ్బులు రూ.7.5 లక్షను బ్యాగులో పెట్టుకుని కాకినాడ నుంచి రాజమండ్రి వచ్చారు. సాయిబాబాకు పరిచయస్తులైన మండపేట గ్రామానికి చెందిన ఎర్నేటి విజయ కుమారి, ఆమె అల్లుడు మాడ మణికుమార్ ఆయనకు కనిపించారు. బ్యాగులో డబ్బులు ఉన్న విషయం గుర్తించారు. వారు కూడా తెలంగాణ వస్తామని చెప్పి అందరూ కలిసి రాజమండ్రిలో బస్సు ఎక్కారు. 29వ తేదీ తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో గోపాలపురం చెక్ పోస్ట్ సెంటర్ వద్దకు వచ్చేసరికి సాయిబాబా నిద్రలో ఉండగా వారిద్దరూ డబ్బుతో ఉన్న బ్యాగు అపహరించి దిగిపోయారు. దీంతో సాయిబాబా గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో ఒకటవ తేదీన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సిఐ పి.బాలసురేష్ బాబు, ఎస్‌ఐ కె.సతీష్ కుమార్ నిందితులను చాకచక్యంగా అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 7.45 లక్షలు రికవరీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-గోపాలపురం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం గోపాలపురం శివారు పొగాకు బోర్డు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు..చాగల్లు గ్రామానికి చెందిన వై.ఆంజనేయులు (32) బైకుపై జంగారెడ్డిగూడెం వెళుతుండగా గోపాలపురం పొగాకు బోర్డు సమీపంలో ఉన్న మలుపు వద్ద వెనుక నుంచి లారీ బలంగా ఢీ కొట్టంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. ఆంజనేయులకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బైకులు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

రెండు బైకులు ఎదురు, ఎదురుగా ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం రాత్రి 8 గంటలకు నల్లజర్ల ప్రకాశరావుపాలెం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. సింగరాజుపాలెం గ్రామానికి చెందిన దయ్యాల సతీష్ నల్లజర్ల వైపు బైకుపై వెళుతుండగా తణుకు గ్రామానికి చెందిన కమలాకర్ నల్లజర్ల వైపు నుండి తాడేపల్లిగూడెం వైపు వెళ్తున్నారు. అతి వేగంగా ఒకరిని ఒకరు ఢీకొనడంతో కమలాకర్ కుడికాలు మూడు చోట్ల విరిగింది. వెంటనే స్థానికులు స్పందించి 108లో తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బోటు తిరగబడి మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రమాదవశాత్తు సముద్రంలో బోటు తిరగబడి మత్స్యకారుడు మతి చెందిన సంఘటన ఇది. ఎస్‌ఐ కెఎం.జోషి తెలిపిన వివరాలు ఇవి. అల్లవరం మండలం నక్కా రామేశ్వరానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు సముద్రంలో వేట నిమిత్తం శనివారం ఉదయం పంతాడి పెంటయ్యకు చెందిన ఫైబర్ ఇంజన్ బోటులో సముద్రంలో చేపల వేటకు వెళ్లారు.చల్లపల్లి పంచాయతీ వాసాలతిప్ప తీరం సముద్రంలో వారు వేటాడుతుండగా సముద్రపు అలలకు బోటు తిరగబడడంతో నక్కా రామేశ్వరానికి చెందిన కొప్పనాతి కోదండం(40) ప్రమాదవశాత్తు నీట మునిగి మతి చెందాడు. మిగిలిన ఐదుగురు మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని తెలిపారు.మతుని సోదరుడు శివయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

పెరిగిన పొలిటికల్ హీట్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఒక వైపు అధికార యంత్రాంగం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు, నిర్వహణ తదితర ఏర్పాట్లపై కసరత్తు పూర్తి చేసిన విషయం విదితమే. మరో వైపు అధికార విపక్ష పార్టీలు ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించాయి. మరి కొన్ని స్థానాలు ప్రకటించాల్సి ఉంది. ఆయా స్థానాల్లో పోటీ చేసేందుకు ఆశావహులు ఆయా పార్టీల అధినేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికార పార్టీ ఇప్పటికీ కొన్ని స్థానాల్లో సిట్టింగ్‌లకు సైతం స్పష్టత ఇవ్వకపోవటం పలు అనుమానాలకు దారి తీస్తోంది. కొత్త అభ్యర్థులను తెరపైకి తీసుకొస్తారా..? లేదా తుది దశలో వారికే కేటాయిస్తారా..? అనే చర్చ జరుగుతోంది. అభ్యర్థులు ఖరారైన స్థానాల్లో ఎన్నికల కోడ్‌కు ముందే హోరెత్తిన ప్రచారం ప్రజలను విస్తు గొలుపుతోంది. మరోవైపు జనసేన, టిడిపి నేతల మధ్య జిల్లా స్థాయిలో వార్ మొదలైంది. రాజమహేంద్రవరం రూరల్ స్థానం ఆశించి భంగ పడిన జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ నిరసన ర్యాలీ సైతం నిర్వహించడంతో ఆ రెండు పార్టీల పర్సపర సహకారంపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. మరోవైపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచే పోటీ చేస్తారనే ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం జోరుగా జరుగుతోందని తెలుస్తోంది. ధరలు, ఛార్జీలు, పన్నుల భారాల నేపథ్యంలో ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న అధికార వైసిపి, అధికార పార్టీని ఓడించటమే లక్ష్యం అంటూ జతకట్టిన జనసేన-టిడిపి ఏ మేరకు సఫలీకృతం అవుతాయో వేచి చూడాల్సి ఉంది.

తప్పుల తడకలతో ఇబ్బందులు

పేదలకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఆచరణలో తగిన సౌకర్యం కల్పించడం లేదని సచివాలయ సిబ్బంది వాపోతున్నారు. పేదలకు ఇచ్చిన పట్టాల్లో పేర్లు, సర్వే నంబర్లు, ప్లాట్ నెంబర్, హద్దులు తప్పుగా ఉండడంతో రిజిస్ట్రేషన్ కావడం లేదు. ఆన్‌లైన్ దరఖాస్తు తర్వాత రిజిస్ట్రేషన్‌కు ఇచ్చిన తేదీన కార్యాలయానికి వచ్చినా తిరస్కరణకు గురవుతుండటంతో లబ్ధిదారులు ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు. మరోపక్క గ్రామాల్లో కరెంట్ కోతల కారణంగా ప్రక్రియ ముందుకు సాగడం లేదు. సాంకేతిక సమస్యలు లేకుంటే 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని చెప్తున్నారు. కాగా రోజూ సర్వర్ సమస్యతో నిరీక్షించాల్సి వస్తోందని లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఏడాదైనా కాల్వల ఆధునీకరణ సాధ్యమేనా

రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని జిల్లా రైతాంగం అభిప్రాయ పడుతోంది. గోదావరి నదీ పరీవాహక ప్రాంతం కావడంతో జిల్లాలో అత్యధిక ప్రాంతాల్లో నీటి వనరులు పుష్కలంగా ఉన్న విషయం విదితమే. బహుళార్థక సాధక ప్రాజెక్టు అయిన పోలవరం పూర్తి చేస్తామంటూ ఇప్పటికి పలుమార్లు వాయిదాలు వేసింది. జాతీయ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తి స్థాయి నిధులు కేటాయించాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని ప్రశ్నించలేని అసమర్థతను వైసిపి ఆత్మవిమర్శ



చేసుకోవాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఏటా వేసవి పనులు నిర్వహించి కాల్వల ఆధునీకరణ, తూటు కాట తొలగింపు, గోదావరి డ్రెడ్జింగ్ నిర్వహించటం దశాబ్దాల కాలంగా ఆనయవాయితీగా వస్తోంది. రబీ సాగుకు సాగునీటి ఇబ్బందులు పొంచి ఉన్నట్లు తెలుస్తోంది. సాగు నీటి సలహా మండలి సమావేశంలో ప్రతిపాదించిన నిధులు ఇప్పటిద వరకూ విడుదలకు నోచుకోలేదు. మరోవైపు ఈ ఏడాది డ్రెడ్జింగ్ పనులు, పంట కాల్వల పూడిక తీత పనులు చేస్తారా.? లేదా అనే సందేహమూ వెంటాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడంతో పాటు ఈ వేసవిలో కాల్వల ఆధునీకరణ చేపట్టాలని రైతాంగం కోరుతోంది.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెరుగుతున్న ఎండలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎండలు క్రమ క్రమంగా పెరుగుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి వేడి గాల్పులు ఊపందుకోవటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మార్చి ప్రారంభంలోనే ఇలా ఉంటే మే నెలలో తార స్థాయికి చేరతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీనికి తోడు అనధికార విద్యుత్ కోతలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారాయి. ఉక్కపోతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పాలనా యంత్రాంగం ఇప్పటికైనా చొరవ చూపి అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

అసత్యాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

ప్రజాశక్తి - కోటనందూరు


డ్వాక్రా మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న మంత్రి

సిఎం జగన్‌పై చంద్రబాబు, పవన్ చేస్తున్న అసత్య ప్రసారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. శనివారం కాకరపల్లి గ్రామంలో డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళను రాజకీయం గాను ఆర్థికంగానూ బలోపేతం చేసిన ఘనత జగన్‌దేనని అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో సంక్షేమ, అభివృద్ధి దిశగా అడుగులు వేసిం దని తెలిపారు. పార్టీలకతీతంగా అందరికీ మేలు చేకూర్చారని, విద్యా , వైద్య, రంగాల్లో అత్యధికమైన నిధులు కేటాయించి ప్రజలకు మంచి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి యల్ల.శ్రీనివాస్, వైస్ ఎంపిపి బి.గంగాధర్, నాయకులు లంక ప్రసాద్, మాకినేడు బాబు, వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణజి, తదితరులు పాల్గొన్నారు.


స్వాగతం పలుకుతున్న అసోసియేషన్ ప్రతినిధులు

ప్రొ కబడ్డీ రిఫరీ మురళీకి ఘన స్వాగతం

ప్రజాశక్తి - సామర్లకోట

జగ్గంపేట ఉన్నత పాఠశాల పిడి బోగిళ్ల మురళీకుమార్ ప్రో కబడ్డీలో వరుసుగా 10వసారి రిఫరీగా పనిచేసి తిరిగి వచ్చిన సందర్భంగా శనివారం మధురపూడి ఎయిర్ పోర్టులో ఆయనకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి శ్రీను, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం, సీనియర్ క్రీడాకారులు నిమ్మకాయల కిరణ్, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు శ్రీను, పవన్‌కుమార్, అజయ్‌కుమార్, బాబీ, రాజ్‌కుమార్, సుధీర్, వెంకట్‌నాథ్, మనోహర్, జాతీయ ఖోఖో కోచ్ పోతుల సాయి ప్రసాద్ స్వాగతం పలికారు.

శృంగార వల్లభ స్వామికి రూ.5.15 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.4,11,640, అన్నదాన విరాళాల ద్వారా రూ.95,518, కేశఖండన ద్వారా రూ.8,400, తులాభారం ద్వారా రూ.300 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. యాత్రికులకు ఆలయ చైర్మన్ కర్రి వెంకటజగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి సభ్యులు కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణచార్యులు, పురుషోత్తమాచార్యులు, సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, గ్రామస్తులు సహాయ సహకారాలు అందించారు.

సర్టిఫికేట్స్ పడిపోయినవి

అల్లవరం మండలం, బెండమూర్లంకకు చెందిన మోకా దేవిక, D/o. మోకా పద్మనాభం సర్టిఫికేట్స్ పడిపోయినవి. ది. 22-02-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం పదవ తరగతి మార్క్ లిస్ట్, టిసి, స్టడీ సర్టిఫికేట్స్‌ను బెండమూర్లంక నుండి ఆటోలో అల్లవరం నెట్ సెంటర్‌కి వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

మోకా దేవిక
D/o. మోకా పద్మనాభం
డోర్ నెంబర్: 2-32, బెండమూర్లంక
అల్లవరం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 81218072266

అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

అంగన్‌వాడీల సేవలు వెల కట్టలేనివని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం ధవళేశ్వరం జక్కంపూడి సీతారత్నం మెమోరియల్ హాల్లో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల సమావేశంలో మంత్రి వేణు మాట్లాడారు. బాల్య దశలో అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు బాల్య దశ నుంచే వారి ఎదుగుదలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ, ఆట పాటలను నేర్పుతూ పాటల రూపంలో చిన్ననాటి నుంచే మంచి విద్యను అందిస్తూ భావితరాలకు మంచి పౌరులను అందించే దిశగా అంగన్వాడీలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఒకరిద్దరు పిల్లలను పెంచడానికే నానా అవస్థలూ పడుతున్న ప్రస్తుత సమాజంలో వీరు బాల్య దశలో ఉన్న అనేక మంది పిల్లలను సంరక్షించి, వారికీ సేవలు అందించడం సాధారణ విషయం కాదన్నారు. అమ్మను మించిన దైవం లేదని, అటువంటి పాత్రను పోషిస్తున్న మీరందరూ ధన్యులని మంత్రి పేర్కొన్నారు. మనకు అనేక కులాలు మతాలు ఉన్నాయని, వాటన్నింటికీ గ్రంథాలు ఉన్నాయన్నారు. దేశంలో సంపన్నుడు పేదవాడనే వ్యత్యాసం లేకుండా భారత సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి మార్గదర్శకంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ఫలితంగా మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పేదరికంలో పుట్టిన బిడ్డ కూలిగానే జీవించాలనే విధానానికి స్వస్తి పలికి వారు ఉన్నత చదువులు అభ్యసించే దిశగా సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అత్యంత ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. అందులో భాగంగానే అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించారన్నారు. ఇదేకాక పేదరికంలో ఉన్న పిల్లలు ఉన్నత చదువులే లక్ష్యంగా వారిని ప్రోత్సహిస్తూ సిఎం వైఎస్.జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన, విదేశీ విద్యా విధానాన్ని క్రమం తప్పక అందిస్తున్నారన్నారు. గర్భస్థ శిశువు నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు పేదల పిల్లల కోసం జగనన్న సంపూర్ణ ఆహారం ప్లస్‌ను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నక్కా రాజబాబు, పెయ్యల రాజేష్, తలారి వరప్రసాద్, గూటంరాజు, పేట రామకృష్ణ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల డీడ్స్ పంపిణీ

ప్రజాశక్తి-కడియం

మండలంలోని జేగురుపాడులో పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ పంపిణీ) కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన సభకు తహసీల్దార్ బి. రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ స్టాలిన్ లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత గరిష్టంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసి చూపించారన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి శనివారం జేగురుపాడు గ్రామానికి చెందిన 261 మంది మహిళా లబ్ధిదారులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆకుల సుధాకర్, మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వీర శివాజీ, పుట్టా బుజ్జి, విఆర్‌ఒలు సిహెచ్.ఆదినారాయణ, డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు, విఆర్‌ఒలతో సమీక్ష

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడిఒ ఎన్.బుజ్జి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలతో పాలనా అంశాలపై సమీక్షించారు. జెకెసి (జగనన్నకు చెబుదాం), ఆరోగ్యశ్రీ కార్డ్స్ పెండింగ్ ఉన్న సచివాలయ సిబ్బంది, ఎఎన్‌ఎంలతో చర్చించారు.

ఇంటర్ పరీక్షలకు 226 మంది

చాగల్లు శ్రీ వెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ పరీక్షల్లో 226 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పావని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నట్టు ఆమె తెలిపారు.

ఉద్యోగుల పెన్షన్‌పై టిడిపికి వినతి

నల్లజర్ల : రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజుకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల సర్వీసులను రెగ్యులర్ చేసి పెన్షన్ గ్రాట్యుటీ కల్పించాలని పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేస్తూ తమ కోరికలను నెరవేర్చే విధంగా జరగనున్న ఎన్నికల మేనిఫెస్టోలో ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ తమ డిమాండ్లను అధినాయకత్వానికి తెలియజేస్తానని ఆయన తెలిపారు.

రాజకీయ లబ్ధి కోసమే వివేకా హత్య

కొవ్వూరు రూరల్ : రాజకీయ లబ్ధి కోసం వివేకానంద రెడ్డిని హత్య చేశారని టిడిపి నాయకుడు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతవరకు హత్య చేసిన వారిని వెనకేసుకుని వారికి కొమ్ముకాస్తూ శిక్ష పడకుండా వారిని కాపాడుతున్న సిఎం వైఎస్.జగన్ నిజమైన నేరస్తుడన్నారు. మరో సభ్యులు కంఠమని రామకృష్ణ మాట్లాడుతూ వివేకా కుమార్తె జగన్ చెల్లెలు సునీత హత్యా రాజకీయాలు చేసేవారికి ఓటు వెయ్యవద్దని చెప్పటం జగన్ దుర్మార్గం చర్యలకు నిదర్శనం అన్నారు. ఈసారి జగన్‌కు ఓటు వేస్తే రాష్ట్రం రావణ కాష్టం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, పొట్రు శ్రీను, వేమగిరి వెంకటరావు, వరిగేటి కాంతరాజు, కొక్కిరిపాటి వెంకటేష్ పాల్గొన్నారు.

నేటి పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, గోకవరం

ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్‌వి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలో డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరముల వయస్సు గల పిల్లలకు అన్ని బూత్‌లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కాగా, మండలం మొత్తం మీద 36 బూత్‌లలో 5,059 మంది 0-5 వయస్సు గల పిల్లలను గుర్తించామన్నారు. ఏదేనా కారణం వల్ల బూత్‌కు రాని వారిని సర్వే చేసి, మరుసటి రోజు పోలియో చుక్కలు వేస్తామన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీల కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొంటారని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం తెలిపారు.

గోకవరం మండలంలోని అన్ని పోలియో బూత్స్‌లో 0 నుంచి 5 వయసు గల చంటిపిల్లలందరికీ ఆదివారం పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేసినట్టు కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ తిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 41 బూత్‌లకు ఒక మొబైల్ ట్రాన్సిట్‌లో పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. మండలంలో మొత్తం 6,412 మంది 0 నుండి 5 వయస్సు గల పిల్లలు పోలియో చుక్కలు వినియోగించుకుంటారని తెలిపారు. మొత్తం 174 మంది వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు పొందేలా చూడాలని తెలిపారు.

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 70 of 2023

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch , Represented by its Foreman/Branch Manager ...*Disputant*
AND
Boraga Ramakrishna Dora & OTHERS ...*Opponents*

OPP-2: MADAKAM RAMARAO, S/OM.CHELLANNA DORA, HINDU, AGED 55 YEARS, HEAD MASTER, T W A UP SCHOOL, MAREDUMILLI.E.G.DT., R/O.D.NO.1-320, YERRAMREDDY NAGAR, RAMAPACHODAVARAM. E.G.DT.,

పై నెంబరు డిస్ప్యూట్ లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 2,49,389/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2వ అపోనెంట్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 12-03-2024 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 12-03-2024 ఉదయం గం॥ 11:00 ని॥కు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేనిఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY
REGISTRAR OF CHITS
KAKINADA

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 69 of 2023

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch , Represented by its Foreman/Branch Manager ...*Disputant*
AND
Kotagiri Jyothi Sri Rama Lalitha Phani Kumari & OTHERS ...*Opponents*

OPP-5: BADUGANTI PRASAD, S/O.B.SATYANARAYANA, HINDU, AGED 40 YEARS, SRI LALITHA FINACIAL ASSOCIATES, PEDDAPURAM. R/O.D.NO.17-2-4, ANKAYYAPETA, PEDDAPURAM. KAKINADA DIST.,

పై నెంబరు డిస్ప్యూట్ లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 3,44,657/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 5వ అపోనెంట్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 12-03-2024 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 12-03-2024 ఉదయం గం॥ 11:00 ని॥కు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేనిఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY
REGISTRAR OF CHITS
KAKINADA

మహారాజశ్రీ రామచంద్రాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. No. 43/2022

Between:
గొలుగురి శ్రీనివాసరెడ్డి, S/o. సత్తిరెడ్డి, డోర్ నెంబర్: 5-10, పందలపాక గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్‌కోడ్: 533343. **-వాది**
మరియు
సంగిసపు నాగేశ్వర శర్మ, S/o. ప్రభాకరరావు, డోర్ నెంబర్: 2-497/3, ఐశ్వర్య నగర్, రమణయ్యపేట, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా పిన్: 533005. **-ప్రతివాది**

పై నెంబరు దావా గ్రంథమునకు గాను ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు సమన్లు/ నోటీసులను త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 07-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావా/ పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

కోటిపల్లి లోవరాజు
జి.మల్లేశ్వరరావు
న్యాయవాదులు, సెల్:9848950994

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT :: HYDERABAD
O.S. No., 3010 of 2021

Between :
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) & Authorized Officer, ...Plaintiff
AND
Sri.A.S.V.R.Krishna ...Defendant

To
Sri.A.S.V.R.Krishna, S/o.Malleswara Rao, Aged about 44 Years, Occ: Employee, R/o.H.No.80-24-6/2, Jayasri Gardens, 1 Street, A.V.Appa Rao Road, Rajahmundry, A.P-533103.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,90,330-68ps_towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 27-03-2024.

In case of your failure to attend before the Court on **27-03-2024** at **10-30** A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village,
HYDERABAD-50.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2518 of 2022

Between :
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
AND
Sri.G.Venkata Seshagiri ...Defendant

To
Sri. G.Venkata Seshagiri, S/o. Venkateswarlu, Aged about 47 Years, Occ:Business, R/o. H.No.3-69, Satra Street, Palivela, Kothapeta(M) East Godavari, ANDHRA PRADESH-533229

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,86,031-92ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 07-03-2024.

In case of your failure to attend before the Court on **07-03-2024** at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village,
HYDERABAD-50.

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 88 of 2023

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch , Represented by its Foreman/Branch Manager ...*Disputant*
AND
Dodda Venkata Krishna & OTHERS ...*Opponents*

OPP-6: BHIMAVARAPU SATYANARAYANA, S/O.B.GURAYAYYA, HINDU, AGED 57 YEARS, PROP:M/S.SRI SHANMUKHA SAI PAPERS, D.NO.10-275/9, SANTOSH NAGAR, RAJAHMUNDRY. R/O.D.NO.23-19-10, HARIPURAM, RAJAMAHENDRAVARAM. E.GDT.,

OPP-7: BHIMAVARAPU SATYAVANI, W/O.B.SATYANARAYANA, HINDU, AGED 51 YEARS, PROP:MS/.SRI SAI BALAJI PAPERS, D.NO.10-275/9, SANTHOSH NAGAR, RAJAHMUNDRY. R/O.D.NO. 23-19-10, HARIPURAM, RAJAMAHEDNRAVARAM. E.G.DT.

పై నెంబరు డిస్ప్యూట్ లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 16,06,822/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 6 మరియు 7వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 12-03-2024 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 12-03-2024 ఉదయం గం॥ 11:00 ని॥కు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేనిఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY
REGISTRAR OF CHITS
KAKINADA

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 18 of 2023

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch , Represented by its Foreman/Branch Manager ...*Disputant*
AND
KOTTURU KASI ESWARUDU & OTHERS ...*Opponents*

Opp-2: CHELLA SRIRAMA CHANDRA MURTHY, S/O.CH V NARASIMHA MURTHY, HINDU, AGED 38 YEARS, PROP:SRIRAM ENTERPRISES AND MOHAN EXPORTS & IMPORT PRAWN TRADING, PATAVALA. R/O.D.NO.4-204, NEAR RAMALAYAM, PATAVALA, TALLAREVU MANDAL. KAKINADA DIST.,

Opp-5: KANAKALA SRI RAMA ANJANEYULU, S/O.K.SATYNARAYANA MURTHY, HINDU, AGED 38 YEARS, M/S.TIRUMALA MARINE FOODS PVT LTD., PATAVALA. R/O. FLAT NO-T2, LAKE VIEW RESIDENCY, SARPAVARAM, KAKINADA RURAL. KAKINADA DIST.,

పై నెంబరు డిస్ప్యూట్ లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 42,42,160/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2 మరియు 5వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 12-03-2024 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 12-03-2024 ఉదయం గం॥ 11:00 ని॥కు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేనిఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY
REGISTRAR OF CHITS
KAKINADA

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 62 of 2023

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch , Represented by its Foreman/Branch Manager ...*Disputant*
AND
Dokka Divakar & OTHERS ...*Opponents*

OPP-2: DOKKA SAMUEL, S/O. D.MATTAYYA, HINDU, AGED 73 YEARS, D.NO.2-30, SAI NAGAR, RAMPACHODAVARAM. E.G.DT.,

OPP-3: BUGULA VEDAVATI, D/O.B NAGUMAIAH, HINDU, AGED 41 YEARS, SENIOR ASSISTANT, O/O.TADIPATRI MUNCIPALITY, TADIPARTRI, ANANTAPHUR. R/O. D.NO. 15/1242, SANJEEVA NAGAR, 2ND ROAD, TADIPARTRI, ANATHAPUR DIST.,

OPP-5: YERRAPRAGADA SRI SATYA VENKATA UMA BALA, W/O. D RAVI KUMAR, HINDU, AGED 36 YEARS, SUB-ENGINEER, AP TRANSCO, O/O.SE/OMC RAJAMAHENDRDAVARAM, RAJAHMUNDRY. R/O. D.NO.1-220, PRAKASAM CONVENT STREET, MADHURANAGAR, KAKINADA.

OPP-6: BUGULA RAJA SEKHAR, S/O.B NAGUMAIAH, HINDU, AGED 43 YEARS, D.NO. 87/1403-1-2, KNL-CAMP-B, KURNOOL.

పై నెంబరు డిస్ప్యూట్ లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 2,47,887/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2వ, 3వ, 5వ మరియు 6వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 12-03-2024 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 12-03-2024 ఉదయం గం॥ 11:00 ని॥కు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేనిఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY
REGISTRAR OF CHITS
KAKINADA